మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :245 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 03-02-2025 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



## మీకు సేవ చేసే అవకాశం ఇవ్వండి..

### ప్రతి సమస్యను పరిష్కరిస్తా: ప్రధాని మోదీ




ఢిల్లీలో పోలింగ్ తేదీ దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా ఆర్కే పురంలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నెహ్రూ కాలంలో 12 లక్షల రూపాయల సంపాదన ఉంటే, నాలుగో వంతు పన్ను చెల్లించాల్సి ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. నాడు ఇందిరా గాంధీ అధికారంలో ఉన్నప్పుడు 12 లక్షల రూపాయల్లో 10 లక్షలు పన్నుల రూపంలో పోయేవి. 10-12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ. 12 లక్షలు సంపాదించి ఉంటే రూ. 2 లక్షల 60 వేలు పన్ను కట్టాల్సి వచ్చేది. అయితే బీజేపీ ప్రభుత్వ బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ. 12 లక్షలు సంపాదించే వ్యక్తి ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖజానాను నింపుకోవడానికి పన్నులు విధించేదన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. భారతదేశం మొత్తం బీజేపీతోనే ఉందన్న ప్రధాని.. ఎవరూ అడగని వారినే మోదీ పూజిస్తారు. ఈ బడ్జెట్‌లో పేదల కోసం అనేక కేటాయింపులు చేశామన్నారు. ఈ బడ్జెట్ పేదలకు ఎంతో బలం చేకూర్చిందని ప్రధాని స్పష్టం చేశారు.

## బ్యూరోకాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మలా సీతారామన్



రూ. 12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని %ఖు×% కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే..ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా..ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు. రూ. 12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని  కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే..ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా..ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు.

## తెలంగాణలో ఉక్కపోత



తెలంగాణ రాష్ట్రంలో జనవరి ముగిసే సమయానికి వాతావారణంలో అనూహ్య మార్పు వచ్చింది. చలి గాలులు తగ్గిపోయి వేడి మొదలైంది. అలా రెండు నెలల వింటర్‌కి గుడ్‌బై చెప్పినట్టైంది. తెలంగాణలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కొద్ది రోజులుగా పెరుగు తున్నాయి. కొన్ని చోట్ల 34-37 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముందుగానే వేసవి వచ్చేసిందా అన్నట్టుగా ఉంటోంది వాతావరణం. ఇవి పగటి పూట ఉష్ణోగ్రతలు కాగా..తెలంగాణ వ్యాప్తంగా రాత్రి పూట 12 నుంచి 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. హైదరాబాద్ విషయానికే వస్తే%ౌ%కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 నుంచి 23 డిగ్రీలుగా 2లో


## తండ్రి శిక్షణలో రాటు తేలిన త్రిష..



ప్రతిష్ఠాత్మక అండర్ 19 మహిళల ప్రపంచకప్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. ఆదివారం (ఫిబ్రవరి 02)న జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. తెలుగు అమ్మాయి త్రిష మరోసారి అదరగొట్టింది. అండర్ 19 టీ-20 వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలవడం వెనుక మన తెలుగమ్మాయి గొంగడి త్రిష ఉంది. అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ ఆమె అదరగొట్టింది. దీంతో ఫైనల్లో సౌతాఫ్రికాపై భారత మహిళల జట్టు విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో టీమిండియా గెలుపొందింది. రెండోసారి వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా ఏకపక్ష విజయాన్ని అందుకుంది. తొమ్మిది వికెట్ల తేడాతో ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 82 పరుగులు మాత్రమే చేయగల్గింది. భారత బౌలర్ల దాటికి దక్షిణాఫ్రికా బ్యాటర్లు చేతులెత్తేశారు. వరుసగా పెవిలియన్ బాటపట్టారు. స్వల్ప పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ జట్టు కేవలం 11.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఈ మ్యాచ్‌లో తెలుగమ్మాయి, భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష%ౌ% భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో సత్తాచాటింది. ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి జట్టుకు సునాయస విజయాన్ని అందించింది. 3 వికెట్లు తీసి 44 పరుగులు చేసింది. దీంతో ఆమెకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసింది కూడా త్రిషనే. మ్యాచ్ తర్వాత త్రిష మాట్లాడుతూ.. మిథాలి రాజ్ తనకు రోల్ మోడల్ అని పేర్కొన్నారు. తనకు సహకరించిన టీమ్ సభ్యులందరికీ ధన్యవాదాలని త్రిష పేర్కొంది. తన తండ్రికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును అంకితం చేస్తున్నానన్నారు త్రిషభారత జట్టు విజయంతో త్రిష ఫ్యామిలీ సంబరాలు చేసుకుంటోంది. తమ బిడ్డ రాణించడమే కాకుండా భారత జట్టుకు విజయాన్ని అందించిందని ఆనందం వ్యకం చేస్తోంది. తన కుమార్తెను ఏదో ఒక స్పోర్ట్‌లో రాణించేలా ప్రోత్సహించాలని భావించిన రామిరెడ్డి తొలుత టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి 2లో

4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..

## కులగణన నివేదికపై చర్చ



తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో కదులుతోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంఖానికి చేరింది. ఫిబ్రవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కులగణన నివేదికపై చర్చించనుంది కేబినెట్. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. సభలో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తుంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపే అవకాశం ఉంది. కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 2లో

### కేబినెట్ సబ్‌కమిటీకి కులగణననివేదిక..

## 55.85 శాతంగా బీసీలు



సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం అయింది. కులగణన వివరాలు సబ్ కమిటీకి వివరించింది కమిషన్. బీసీ కోటాపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపనుంది. కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. సర్వే వివరాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని అన్నారు. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 2లో

## ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే లేఖ రాసిన సొంత పార్టీ ఎమ్మెల్యే..



అధికార పార్టీ ఎమ్మెల్యేల భేటీ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఆ భేటీలో ఎవరెవరు పాల్గొన్నారు..? ఎందుకు భేటీ అయ్యారనే విషయాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే కూపీ లాగుతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖాస్త్రం సంధించారు. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి భేటీలో పాల్గొన లేదని ముఖ్యమంత్రికి లేఖ రాసిన నాయిని రాజేందర్ రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు. ప్రభుత్వంపై బురదజల్లే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిపై పరువు నష్టం దావా వేస్తానని చట్టపరంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నివాసంలో భేటీ అయి కేబినెట్‌లోని ఒక మంత్రి వ్యవహారశైలి పైన చర్చించినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఆ మంత్రి పైన పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లుగా ప్రచారం జరిగింది. అయితే ఆ ఎమ్మెల్యేల రహస్య భేటీ 2లో

### సమాఖ్య స్ఫూర్తిని

## చాటిన బడ్జెట్



రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ.. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించి తీర్చిదిద్దిన బడ్జెట్. పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూ.. అన్ని వర్గాలకు ఈ బడ్జెట్ సమ న్యాయం చేస్తుంది. కేంద్రం ఏ పథకం తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణ ప్రజలకు దక్కుతోంది. హైదరాబాద్ వంటి నగరాలకు రూ. 10వేల కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ రానుంది. 2లో

# తండ్రి శిక్షణలో రాటు తేలిన త్రిష..

ఆటలు ఆడేలా త్రిషను ప్రోత్సాహించారు. కానీ, కూతురు సత్తా, ఉత్సాహం చూసి.. తను క్రికెట్‌కు బాగా సరిపోతుందని గుర్తించారు. త్రిషకు రెండున్నరేళ్ల వయసులో ప్లాస్టిక్ బాల్, బ్యాట్‌తో ఆయనే శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు. ఐదేళ్ల వయసొచ్చాక తనతోపాటు గ్రౌండ్‌కు తీసుకెళ్లి.. రోజుకు మూడొందల బంతులను త్రిషకు వేసేవారు. ఆ తర్వాత సిమెంట్ పిచ్‌ను ఏర్పాటు చేసి త్రిషతో ప్రాక్టీస్ చేయించేవారు. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిన రెండేళ్ల లోపే త్రిష హైదరాబాద్ అండర్-16 జట్టుకు ఆడింది. ఆ తర్వాతి ఏడాదే అండర్-19, అండర్-23లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అటుపై అండర్-19 ఛాలెంజర్ ట్రోఫీలో ఆడే అవకాశం త్రిషకు లభించింది.

## 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం.. కులగణన నివేదికపై చర్చ

శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది.

మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్?పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని, పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం.

## ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే లేఖ రాసిన సొంత పార్టీ ఎమ్మెల్యే..

కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది.. రకరకాల ప్రచారం జరిగింది. అందులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అధిష్టానం దూతలు ఆయనతో ఫోన్‌లో సంప్రదించినట్లుగా సమాచారం.. తాను ఎక్కడికి వెళ్లలేదని, ఆ భేటీ గురించి తనకు తెలియదని స్పష్టం చేసిన నాయిని, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. తాను ఎవరితో భేటీలో పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన నాయిని రాజేందర్ రెడ్డి.. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. సీఎంను కలిసి పిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వ పై కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని లేఖలో పేర్కొన్న నాయిని రాజేందర్ రెడ్డి ఈ కుట్రల వెనుక ఎవరు ఉన్నా వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. సోషల్ మీడియా కుట్రలు, యూట్యూబర్స్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోబోతున్నానని తెలిపారు. ఒకవేళ సొంత పార్టీ ఎమ్మెల్యేలు స్వంత పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు కూర్చొని అబివృద్ధిపై చర్చిస్తే తప్పేముందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తో చర్చించిన అనంతరం తనపై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని %మీూా% నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు.

# ఇండ్లు లేని పేదలకు పట్టాలు అందించాలి

### ఈనేల 4న ఇళ్ల స్థలాలు పట్టాల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి
### సీపీ ఏం ఆధ్వర్యంలో గుడిసెలు వేసిన పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్
### జయప్రదం చేయండి సిపిఎం జిల్లా నాయకులు ఎం చుక్కయ్య పిలుపు

**హన్మకొండ, ఫిబ్రవరి 02 (నమస్తే హైదరాబాద్)**

గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి నీరు పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న ఇళ్ల స్థలాలు పట్టాల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండని సిపిఎం జిల్లా నాయకులు ఎం చుక్కయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కాజీపేట,హన్మకొండ మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈరోజు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో భూ పోరాటంలో జిల్లా నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ... న్యూ శాయంపేట ప్రాంతంలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం చుక్కయ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డు లోని న్యూ శాంపేటలో సర్వేనెంబర్ 966 లో గల 4:30 గుంటల ప్రభుత్వ భూమిలో పేదలచే ఎర్రజెండాలు పాతి ఆ భూమిని ఆక్రమించడం ద్వారా భూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా కాజీపేట మండలంలోని ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ భూ పోరాటంలో అర్హులైన పేద ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాజీపేట మండలంలోని అన్ని వార్డులు, గ్రామాలలో సర్వేలు చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించి 579 కందుల బండ భూమిని భూకబ్జాదారుల నుండి భూములను కాపాడి వెంటనే కంచ ఏర్పాటు చేయాలని, ఇండ్లు లేని పేద ప్రజలకు ఇంటి స్థలాలు కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా పట్టణాలలో ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగి పేద ప్రజలు కిరాయికి కట్టలేక ఉండలేక నానా ఇబ్బందులు పడుతున్నారని పట్టణాల్లో కులాలు, మతాల వారీగా అద్దెలు దొరకడం లేదని, ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇల్లు లేనటువంటి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు, సూర్జిత్ నగర్ 58 జీవో ప్రకారం





300 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి అలాగే న్యూ శాయంపేట అంబేద్కర్ నగర్ లో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలకు పంచాలని, ఈ నగరంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలందరికీ 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని లేనిచో రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించి, ప్రభుత్వ భూములను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలచే ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నాయకులు కారు ఉపేందర్, కాజీపేట మండల నాయకులు మదన్ చారి, దార్న ప్రభాకర్, గజవెల్లి మొగిలి, జంపాల మురళి, డి లక్ష్మి, కురుకు రజిత, భవాని వెంకటేష్, ఇనుముల వనమాల, ఎండి షర్ఫుద్దీన్, రామక్క ప్రశాంత్, అబ్రహం, రేణుక, జ్యోతి, రాజేశ్వరి, రాజు, రజిత, సునీత, ఉమా గుడిసేవాసులు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలకు పంచాలని, ఈ నగరంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలందరికీ 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని లేనిచో రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించి, ప్రభుత్వ భూములను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలచే ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నాయకులు కారు ఉపేందర్, కాజీపేట మండల నాయకులు మదన్ చారి, దార్న ప్రభాకర్, గజవెల్లి మొగిలి, జంపాల మురళి, డి లక్ష్మి, కురుకు రజిత, భవాని వెంకటేష్, ఇనుముల వనమాల, ఎండి షర్ఫుద్దీన్, రామక్క ప్రశాంత్, అబ్రహం, రేణుక, జ్యోతి, రాజేశ్వరి, రాజు, రజిత, సునీత, ఉమా గుడిసేవాసులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉక్కపోత

నమోదవుతున్నాయి. వాతావరణ మార్పులకు ఇదే ఉదాహరణ అని అధికారులు చెబుతున్నారు.అయితే..కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరో మూడు రోజుల వరకూ 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే మూడు రోజుల పాటు వాతావరణం పొడిగానే ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ %×వీణ% వెల్లడించిన వివరాల ప్రకారం..ఉదయం పూట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముంది. మూడు రోజుల్లో వాతావరణంలో మరిన్ని మార్పులు చూస్తామని అధికారులు తెలిపారు. ఇక తెలంగాణ వెదర్‌మేన్ కూడా హైదరాబాద్‌లో వాతావరణ మార్పులకు సంబంధించి ఓ పోస్ట్ పెట్టాడు. గుడ్‌బై వింటర్స్ అంటూ పోస్ట్ చేశాడు. ఫిబ్రవరి 1 నుంచి 12వ తేదీ వరకూ వాతావరణం పొడిగానే ఉంటుందని, రానురాను పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని చెప్పాడు. కాకపోతే..రాత్రి పూట మాత్రం కొంత వరకూ చలి ఉండే అవకాశముందని, క్రమంగా అది కూడా తగ్గిపోతుందని వివరించాడు. ఇప్పటికే ఆ తేడా తెలుస్తోంది. సాయంత్రం చల్లగాలి తీవ్రంగా ఇబ్బంది పెట్టేది. కానీ..కొద్ది రోజులుగా అది తగ్గిపోయింది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..తెలంగాణ వ్యాప్తంగా అప్పుడే విద్యుత్ డిమాండ్ పెరిగిపోయింది. సాధారణంగా మార్చి నెల నుంచి ఈ డిమాండ్ మొదలవుతుంది. కానీ ఈ సారి ముందుగానే ఫిబ్రవరి నుంచే వినియోగం పెరగడంతో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది.

## కేబినెట్ సబ్‌కమిటీకి కులగణన నివేదిక.. 55.85 శాతంగా బీసీలు

3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది.

సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో కులగణన చేపట్టినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ గైడెన్స్ మేరకు ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంత్రులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఉత్తమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిపోర్టు ద్వారా అత్యంత వెనకబడ్డ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## సమాఖ్య స్ఫూర్తిని చాటిన బడ్జెట్

అమృత్ పథకానికి నిధులు రూ.10 వేల కోట్లకు పెంచడం ద్వారా తెలంగాణలోని 125కు పైగా పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి.

# ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల తో కదలిరండి ..

### పిలుపునిచ్చిన మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్పరపు ఉపేందర్ మాదిగ



**జనగాం ( నమస్తే హైదరాబాద్ ):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, జనగాం జిల్లా కేంద్రంలోని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్పరపు ఉపేందర్ మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 100 డప్పులతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్ కు తిరిగి వస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతోనే దీటైన సమాధానం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్డెక్కి పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని. వారు వర్గీకరణకు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం కాదని ఆయన తెలిపారు. వేల గొంతులు లక్ష డప్పులు రాష్ట్రం వ్యాప్తంగా మాదిగలంతా భారీ ఎత్తున కదిలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిప్ప రపు ఉ పేందర్ పిలుపునిచ్చారు.

## ఆదాయం సమకూర్చుతున్నా చిన్నచూపు..

కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయి. స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆమేరకు నిధులు కేటాయించలేదు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12% పెరిగింది. అయినా రాష్ట్రంపై చిన్నచూపు చూశారు. బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా మోదీ ప్రభుత్వం ద్రోహం చేసింది. తెలంగాణకు కేంద్రం గాడిదగుడ్డు బడ్జెట్ ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చెప్పి బడ్జెట్లో వివక్ష చూపడం అన్యాయం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల.. తెలుగుగింటి కోడలై ఉండి కూడా తెలంగాణపై ప్రేమ చూపలేదు. ఇది బిహార్ ఎన్నికల బడ్జెట్‌లాగానే ఉంది. ఎన్నికల సమయంలో తెలంగాణకు ప్రధాని మోదీ, బీజేపీ నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

## కార్పొరేట్ అనుకూల, పీడిత ప్రజల వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

పేర్ల నాగయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి




**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 02:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని అన్నారు. బడా కార్పొరేట్లకు, బడా కార్పొరేట్ శక్తులకు ఎన్నో తాయిలాలు ప్రవేశపెట్టిన కేంద్రం, మరొకసారి తాను కార్పొరేట్ శక్తులకు అనుకూలమని నిరూపించుకుంది. బడా బడా కార్పొరేటర్లకు అనుకూలమైన విధానాలను బడ్జెట్లో ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్ మొత్తం కూడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని ఆయన ఆరోపించారు. ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల, దళితుల,మహిళల అభివృద్ధి కొరకు ఎలాంటి పథకాలు లేవన్నారు. విద్యా వైద్యానికి బడ్జెట్ కేటాయింపుల్లో ఏ మాత్రం న్యాయం జరగలేదని ఆరోపించారు. విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మహిళా సాధికారత అనే అంశాన్ని బడ్జెట్లో పూర్తిగా మర్చిపోయారని అన్నారు. నూటికి 70 శాతం గా ఉన్న వ్యవసాయ కూలీలకు ఈ బడ్జెట్ తోటి ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. దినసరి కూలీలకు దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ప్రతి వస్తువుపై పన్నులు వేసి, రోజు కూలి నిరుపేదలందరినీ అర్ధాకలితో చంపుతుందని అన్నారు. చివరకు చిన్న పిల్లలు తినే పేలాలపై కూడా పన్నులు వేసిందని ఆయన ఆవేదన చెందారు. గ్రామీణ ప్రజలకు అంతో ఇంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీని పూర్తిగా నిర్లక్ష్యం చేసి చేసిందని ఆరోపించారు. ఉపాధి హామీకి బడ్జెట్లో ఏమాత్రం కేటాయింపులు జరగలేదని అన్నారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని ఈ బడ్జెట్ చిన్న చూపు చూసిందని ఆవేదన చెందారు. వ్యవసాయ రంగానికి కావలసిన సబ్సిడీలు ప్రకటించకుండా, బడా కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్మిక సంక్షేమం ఈ బడ్జెట్లో కంటికి కనిపించలేదని ఆవేదన చెందారు. ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలలో ఏదో చేస్తామనే భ్రమలు మాత్రం కల్పించారు తప్ప అక్కడ కూడా ఏమీ లేదు. అందుకే ఇది కార్పొరేట్ అనుకూల, పీడిత ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ని వ్యతిరేకించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కందుకూరి కొండయ్య, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు గోగుల వీరబాబు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డివిజన్ సభ్యులు రాయిల రాజకుమార్, నాయకులు పాల బిందెల రాములు, గూడూరు నాగయ్య, రెడ్డి రాజుల అర్వపల్లి, బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు తెలంగాణ కార్మిక సంక్షేమ భీమాను అతి త్వరలో అందజేస్తాం

### గౌడిచర్ల సత్యనారాయణ బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి





**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 02:** తుంగతుర్తి మండల పరిధిలోని తుంగతుర్తి మరియు వెంపటి గ్రామాలకు చెందిన వీరబోయిన శ్రీనివాస్,రామణబోయిన బిక్షం అనే ఇద్దరు కార్మికులు గత నెల అనారోగ్యంతో మరణించటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలంగాణ కార్మిక సంక్షేమ భీమాను అతి త్వరలో వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాతు కార్మిక సంక్షేమ ప్రదాత తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా" గాదరి కిశోర్ కుమార్ గారు ఆనాడు నియోజకవర్గం లో ఉన్న అసంఘటితంగా ఉన్న కార్మికులను సంఘటితము చేసి వారిని చైతన్య పరుస్తూ వారి సంక్షేమానికి నాడు వేసిన బాటలు నేడు అందుతున్న సంక్షేమ ఫలాలకు నిదర్శనం అన్నారు. నిరుపేదలైనా భవన నిర్మాణ రోజువారీ కూలీలకు వారి ఆర్థిక సహకారం అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల ద్వారా రోడ్డు ప్రమాదములకు గురై మరణించిన సాధారణ మరణానికి గాని, మీటర్నిటి, మ్యారేజ్, గాని వచ్చే బీమా డబ్బులు అనేకమంది కుటుంబ సభ్యులకు అందుతున్నాయంటే కిశోర్ అన్న కృషి మరియు సహకారమే, అధికారం ఉన్న లేకపోయినా కార్మిక నేస్తం కిశోరన్న ఎదో ఒక కుటుంబంలో ఎదో ఒక సమయంలో ఇలాంటి ఒక సంఘటన జరిగినప్పుడల్లా అయన పేరు ప్రస్తావన కు వస్తూనే ఉంటుందని అన్నారు. రానున్న రోజులలో కార్మిక రంగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతము చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు గడ్డంసోమేశ్,మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్, రాజేష్ తోడేటి వెంకన్న, సతీష్ కుమార్ గడ్డం ఉమా శివ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

### భద్రాచలం పట్టణంలో ఫిబ్రవరి 4,5తేదీలలో జరిగే జనరల్ కౌన్సిల్ పోస్టర్లు ఆవిష్కరణ

### ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి




**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 02:** విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిడియస్యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, గుర్తించారని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచినా ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులు భర్తీ చేయడం వదిలేశారని, విశ్వవిద్యాలయాలలో కనీస సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం, దేశంలో అందరికి సమానమైన, నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పీడీఎస్యూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి, విద్యారంగ సమస్యలపై అనేక తీర్మానాలు చేసి, విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సూరం విజయ్,రవి, యశ్వంతి, శ్రీజ, పల్లవి,తేజస్విని,గీతిక,రమ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలం,పొట్టిగుట్ట తండాకు చెందిన మూడ దంజ్య దేవిల కుమార్తె పావని సురేష్ పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్ వారి వెంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,గ్రామపార్టీ అధ్యక్షుడు నునావత్ నరసింహా,మండల సీనియర్ నాయకులు మాసంపెల్లి మహేందర్,తోటకూరి రమేష్,భూక్య మల్లేష్,శంకర్ నాయక్, రుద్రోజు చారి,సుడిగాలి నరేష్,కారు పోతుల నరేష్,ఫత్తేపురపు శేఖర్,తోటకూరి మహేష్,శ్రీను,వీరన్న,లాలూ నాయక్,చంద్రు నాయక్,బూడిది రాములు,బద్రు,మూడ అశోక్,మహేందర్, భాస్కర్,రవీందర్,యాదగిరి, శ్రీకాంత్, ప్రవీణ్,అనిల్,చింత సాగర్,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంగే ఉపేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్.



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంగే నాగేష్ తల్లి ఇంగే ఉపేంద్ర ఇటీవల మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 వేలు ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో. పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,కౌడగాని సోమనరసయ్య,పెద్ది శ్రీను,పంతం రవి,మాసంపల్లి మహేందర్,చిరునాగుల ఐలయ్య,మైనాల మల్లాజీ,గంగరబోయిన మల్లయ్య,కొమగల సోమయ్య,రంగు శీను,జేరిపోతుల కిష్టయ్య,పెద్ది ఎల్లా గౌడ్,బోడిద సోమయ్య,కాసగాని యాదగిరి,దొరగాని భాస్కర్,భునగిరి భాస్కర్,ఎండి యాకు పాషా,ఆస్నాల కొమరాజి,అప్పిడి నరసింహారెడ్డి,మాసంపల్లి ఎల్లయ్య,మాసంపల్లి భాస్కర్,సుడిగాలి నరేష్,పెద్ది రేవన్,భునగిరి ప్రశాంత్,పెద్ది రంజిత్,గువ్వల శ్యామ్,బత్తేపు అనిల్,తోటకూరి రమేష్, పత్తేపురం శేఖర్,కారుపోతుల నరేష్,తోటకూరి మహేష్,చింత సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు సభను విజయవంతం చేయాలి



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 2:** ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మండల అధ్యక్షులు కొండగడుపుల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రతి పల్లె నుండి రాజధాని హైదరాబాద్ వరకు లక్షలాది డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో సెంటర్లో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి,బాబు జగ్జీవన్ రావు గార్లకు పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించి డప్పుల దరువుతో భారీ ర్యాలీ నిర్వహించి ఏబిసిడి వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ కళామండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ గారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా జరుగుతున్నది న్యాయమైన పోరాటమని గౌరవ ధర్మసనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి మాల సోదరులు కలిసి రావాలని, ప్రభుత్వం కాలయాపన చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు పోలేపాక వీరమల్లు గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున జరిగే ఈ యొక్క సంస్కృతిక ప్రదర్శనకు పల్లె పల్లె నుండి ప్రతి మాదిగ డప్పు సంకకు వేసుకొని హైదరాబాదుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్ గారు మాట్లాడుతూ ఈ ధర్మబద్ధమైన పోరాటానికి యావత్ సమాజం అండగా నిలబడిందని 58 కులాలు ఒక్కటై డప్పుల దరువుతో దండోరా దరువు వేసి ఏబిసిడి సాధించాలని కోరారు. మాకు సహకరించిన అన్ని కులాలకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మల్లెపాక సాయిబాబు, పోలేపాక అంజయ్య, కోటేష్, మల్లెపాక సుధాకర్, బొంకూరు జలంధర్, కత్తుల నరేష్, కొండగడుపుల నవీన్, కొండగడుపుల వెంకటేష్, తడకమల్ల సురేష్, బొంకూరి నవీన్, దంతాలపల్లి మనోజ్, పురుషోత్తం, గురవయ్య, వెంకన్న, ఎర్ర రమేష్, సురేందర్, వెంపటి రమేష్, పోలేపాక రవి, గడ్డం ఉమాశివ, గుడిపాటి కిరణ్, డప్పు విజయ్, ఉద్యమ సహచరులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బూడిద ప్రశాంత్ గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు తండా రమేష్ గౌడ్, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు బసవ సోమనర్సయ్య గౌడ్, మండల నాయకులు మొలుగురి రమేష్ గౌడ్, మొలుగురి యాదగిరి గౌడ్, మొలుగురి సోమ నరసయ్య గౌడ్, బుర్ర శేఖర్ గౌడ్, ఏల్లందుల భాస్కర్ గౌడ్, గనగని సోమన్న గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణలో పవర్ అలర్ట్.. సమ్మర్ స్టార్ట్ కాకముందే రికార్డు స్థాయిలో వినియోగం..

సహజంగానే వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. డిమాండ్‌కు తగ్గ సప్లై చేయటానికి డిస్కంలు కసరత్తులు చేస్తుంటాయి. ఈసారి సమ్మర్ స్టార్ట్ కాకముందే ఈ కసరత్తును విద్యుత్ రంగ సంస్థలు ప్రారంభించాయి. గత ఏడాది మార్చిలో అత్యధికంగా 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడితే ఈసారి వేసవి రాకముందు జనవరిలోనే 15,205 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఎండలు పూర్తిగా మొదలు కాకముందే ఈ రకమైన డిమాండ్ ఉంటే పిక్ సమ్మర్‌లో ఊహించని స్థాయిలో డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. అయితే కేవలం గృహ వినియోగం వల్లనే ఇంత డిమాండ్ పెరగలేదు. దీనికి పలు కారణాలు ఉన్నాయి. ఈసారి వర్షాలు బాగా పడి రికార్డ్ స్థాయిలో పంట దిగుబడి సాధించింది తెలంగాణ రాష్ట్రం. అందుకు వ్యవసాయ విద్యుత్ వినియోగం డిమాండ్ చాలా పెరిగింది. దాంతో పాటు పారిశ్రామిక గృహ వినియోగంలో కూడా భారీగా వృద్ధిరేటు కనపడింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ జనవరిలో పదివేల మెగావాట్ల విద్యుత్ రిమాండ్ ఏర్పడితే ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే 5000 మెగాపట్ల డిమాండ్ ఉంది. మొత్తం కలిపి 15 వేల మెగాపట్ల డిమాండ్ ఏర్పడింది. ఏడాది పీక్ సమ్మర్‌కి కనీసంగా 17000 నుంచి 18 వేల మెగావాట్ల పైచిలుకు డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం భట్టియాసంగితో పాటు రానున్న ఎండాకాలంలో డిమాండ్‌కు తగ్గట్టుగా క్వాలిటీ కరెంట్ సప్లై చేయడంపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దృష్టి సారించాయి. విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ రంగ సంస్థలు ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూలు నిర్వహిస్తున్నాయి. విద్యుత్ శాఖ మంత్రి అయిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా సప్లై ఏ విధంగా ఉందనే అంశంపై మానిటర్ చేస్తున్నారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిస్తున్నారు.

జనవరి 31న రికార్డు స్థాయిలో 15,205 మెగావాట్లు వినియోగంగతేడాది జనవరిలో పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా ఈ సంవత్సరం జనవరి 31న రికార్డు స్థాయిలో 15,205 మెగావాట్లు నమోదైంది. ఇది గతేడాది పీక్ సమ్మర్‌లో ఉన్న డిమాండ్ కన్నా ఎక్కువ. పోయిన ఏడాది మార్చి మూడున అత్యధికంగా 15,623 మెగా డిమాండ్ ఏర్పడింది. డిమాండ్ ఎంత పెరిగిన దానికి తగ్గట్టుగా సరఫరా అందించేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ తాకిడిని తట్టుకోవడానికి సీనియర్ ఇంజనీర్లను ప్రతి జిల్లాకు నోడల్ అధికారులు నియమించి, విద్యుత్ కంట్రోల్ రూమ్ 1912 బలోపేతం చేసి ఎప్పుడు ప్రజల్లోకి అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తికి కసరత్తు మరోవైపు పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సింగరేణి ద్వారా నిరంతరాయంగా రోజుకు 17 లక్షల క్యూబిక్ మీటర్ల బొగ్గు సరఫరా జరిగే విధంగా చూస్తున్నారు. దాంతోపాటు సోలార్ పవర్ల సామర్థ్యాన్ని కూడా పెంచాలని చూస్తున్నారు. ఇక పవర్ బ్యాంకింగ్ విధానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో డిమాండ్కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా చేయగలమని అధికారులు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలకు లో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ఇక్కడి నుంచి సప్లై చేసి ఇక్కడ డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు అక్కడి నుంచి దిగుమతి చేసుకునే విధానమే పవర్ బ్యాంకింగ్. ఉత్తర దక్షిణ భారతదేశానికి విద్యుత్ వినియోగ సీజన్లలో వ్యత్యాసాలు ఉండటంతో పవర్ బ్యాంకింగ్ విధానం ద్వారా పిక్ సమ్మర్ టైంలో డిమాండ్‌కు తగ్గ సప్లై చేయగలమని అధికారులు చెబుతున్నారు.

# మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం...





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా విహారిక కాలనీ సి సెక్టార్ అసోషియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసిన ఆత్మీయ సేవకుడు 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 25వ డివిజన్ లోని కాలనీ ల ప్రజలకు సేవ చేసే అదృష్టం, నిరంతరం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో మీ వెంటే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పాలిసెట్ షెడ్యూల్ ఖరారు.. రాత పరీక్ష ఎప్పుడంటే?

హైదరాబాద్, ఫిబ్రవరి 2: తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం మే 16వ తేదీన పాలిసెట్ నిర్వహించాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు దరఖాస్తుల స్వీకరణ మొదలు ఫలితాల వెల్లడి వరకు పూర్తి షెడ్యూల్‌ను కూడా రూపొందించారు. స్థానికతకు సంబంధించి స్పష్టత వచ్చిన వెంటనే షెడ్యూల్‌ను విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, కరీంనగర్ పాలిటెక్నిక్ తదితర కళాశాలల్లో 15 శాతం సీట్లను అన్ రిజర్వ్‌డ్ కింద కేటాయిస్తున్నారు. వాటికి ఏపీ విద్యార్థులు సైతం పోటీపడతారు. అయితే స్థానికత, రాష్ట్రపతి ఉత్తర్వులు వంటి అంశాలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక అందజేయాల్సి ఉంది. ఇది అందిన వెంటనే వీటన్నిటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆ వెంటనే నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు కార్యచరణ సిద్ధంగా ఉన్నారు. కాగా గతేడాది ఫిబ్రవరి 15న పాలిసెట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనితోపాటు ఈఏపీసెట్, ఐసెట్, లాసెట్ వంటి తదితర నోటిఫికేషన్ల జారీపై కూడా త్వరలోనే ప్రభుత్వం స్పష్టత ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు.

నిఫ్ట్ యూజీ, పీజీ సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు వచ్చేశాయ్.. ఫిబ్రవరి 9న పరీక్ష

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) 2025 యూజీ, పీజీ ప్రవేశాలకు నిర్వహించనున్న ఎంట్రన్స్ టెస్ట్‌కు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి వివరాలు పొందవచ్చు. ఫిబ్రవరి 9వ తేదీన రెండు షిఫ్టుల్లో ఈ పరీక్ష జరగనుంది. కాగా దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 18 క్యాంపస్‌లల 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్ట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. మరో రెండు రోజుల్లో హాల్ టికెట్లు కూడా జారీ చేయనుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..